

నల్లగొండలో సోమవారం బీఆర్ఎస్ నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభకు పెద్దసంఖ్యలో తరలివచ్చిన పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు

# నల్లగొండ నగారా.. గర్జించిన ఘన్‌పూర్

- శివాలెత్తిన నకిరేకల్.. మురిసిన మానకొండూరు
- కేసీఆర్ ప్రజాఆశీర్వాద సభలు సక్సెస్
- ఊరూరా కదిలొచ్చిన ప్రజలు, శ్రేణులు
- దారుల్లో గులాబీ జెండా రెపరెపలు
- నినాదాల హోరు.. చప్పట్ల జోరు



మానకొండూరు సభలో మహిళల జోష్

వరంగల్/నల్లగొండ/కరీంనగర్, నవంబర్ 20 (నమస్తే తెలంగాణ ప్రతినిధి)/సూర్యాపేట: సీఎం కేసీఆర్ పర్యటన సందర్భంగా నలుదిక్కులు పిక్కటిల్లేలా నల్లగొండలో నగారా మోగింది. నకిరేకల్ శివాలెత్తి నాట్యమాడింది. స్టేషన్‌ఘన్‌పూర్ గర్జించింది. మానకొండూరు నియోజకవర్గం మురిసింది. సోమవారం ఆయాచోట్ల సీఎం కేసీఆర్ పాల్గొన్న ప్రజాఆశీర్వాద సభలు జనజాతరను తలపించాయి. గులాబీ జెండా రెపరెపలతో, హోరెత్తిన నినాదాలతో ఊరూరా జనం, బీఆర్ఎస్ శ్రేణులు చీమలదండుల వోలే బారులు తీరి సభలకు తండోపతండాలుగా తరలివచ్చారు. బీఆర్ఎస్ అభ్యర్థులు కంచర్ల భూపాల్‌రెడ్డి, చిరుమర్తి లింగయ్య, కడియం శ్రీహరి, రసమయి బాలకిషన్ అధ్యక్షతన జరిగిన ఈ సభలు పోటెత్తిన జనంతో విజయవంతమయ్యాయి. నల్లగొండకు లక్ష మందికి పైగా ప్రజలు తరలిరావడంతో పట్టణం జనసంద్రంగా మారింది. నకిరేకల్‌లోని మూసీ రోడ్డులో పంట పొలాల మధ్య 100 ఎకరాల్లో ఏర్పాటుచేసిన సభా ప్రాంగణంలో జనం శివాలెత్తి నాట్యమాడారు. సీఎం కేసీఆర్ కాంగ్రెస్‌ను, ఆ పార్టీ నాయకులను విమర్శించినా, కొత్త హామీలను చెప్పినా, ఎమ్మెల్యే లింగయ్య పేరును ఉచ్చరించినా జనం పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ కేరింతలు కొట్టారు. లింగయ్య గెలుపును బ్రహ్మదేవుడు దిగివచ్చినా ఆపలేడని అనడంతో జనం కేరింతలు కొట్టారు.

### మందిమాటలతో మారు మనుంబోతే..

సీఎం కేసీఆర్ నకిరేకల్ సభలో సామెతలు, చలోక్తులతో రక్తికట్టించారు. 'మందిమాటలు పట్టుకొని మారు మనుంబోతే మళ్లొస్తాలికే ఇల్లు కాలిపోయింది' అన్న సామెతను గుర్తు చేయగా సభలో నవ్వులు వెల్లివిరిశాయి. నకిరేకల్, నల్లగొండను ఈ పదేండ్లల్లో అద్భుతంగా తీర్చిదిద్దుతున్న అభివృద్ధి ప్రదాత సీఎం కేసీఆర్ పట్ల అభిమానాన్ని చాటేందుకు పోటీ పడిన ఆయా నియోజకవర్గాల ప్రజలు తండోపతండాలుగా తరలిరావడం విశేషం. కళాకారులు మధుప్రియ, మానుకోట ప్రసాద్, సందీప్ బృందాల ఆటాపాటలు సభికులను ఉర్రూతలూగించాయి. జనగామ జిల్లా స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గ కేంద్రంలో వరంగల్-హైదరాబాద్ జాతీయ రహదారి జనంతో నిండిపోయింది. దానిపక్కన సభా ప్రాంగణానికి ఊహించిన దానికంటే ఎక్కువ మంది తరలివచ్చారు. కళాకారుల పాటలకు గులాబీ కండువాలను ఊపుతూ జనం నృత్యాలతో కోరస్ కలిపారు. కరెంట్, ధరణి గురించి సీఎం కేసీఆర్ వివరించినప్పుడు జనం నుంచి పెద్ద ఎత్తున స్పందన కానవచ్చింది. మానకొండూర్ నియోజకవర్గంలోని తిమ్మాపూర్ మండలం ఎల్ఎండీలోని శ్రీ చైతన్య ఇంజినీరింగ్ కళాశాల ఆవరణలో నిర్వహించిన ప్రజాఆశీర్వాద సభకు మానకొండూర్, తిమ్మాపూర్, శంకరపట్నం, గన్నేరువరం, బెజ్జంకి, ఇల్లంతకుంట మండలాల నుంచి తండోపతండాలుగా వచ్చి విజయవంతం చేశారు. తిమ్మాపూర్ పోలీస్‌స్టేషన్ నుంచి సభాస్థలి వరకు రెండు కిలోమీటర్ల పొడవునా జనం బారులుదీరి కనిపించారు. బాలకిషన్‌ను 80 వేల మెజార్టీతో గెలిపించాలన్న కేసీఆర్ మాటకు సభికులంతా చేతుల పైకెత్తి జైకొట్టడంతో రసమయి బాలకిషన్ ఇగ గెలిచినట్టేనని చెప్పారు. సీఎం మాటలకు కరతాళ ధ్వనులతో జైకొట్టారు. కాంగ్రెస్, బీజేపీ తీరుపై వ్యంగ్యాస్త్రాలు సంధించారు.



నల్లగొండ .. గులాబీ జెండా నల్లగొండ జిల్లా కేంద్రంలో నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభలో జై తెలంగాణ నినాదాలు చేస్తున్న మహిళలు



ఆర్వో శ్రీనివాసరెడ్డి, ఏఆర్వో రజనీకాంత్‌రెడ్డి సమక్షంలో ఇంటి నుంచే ఓటు వేస్తున్న వృద్ధురాలు

# ఇంటి నుంచే ఓటింగ్ షురూ

- తొలుత శేరిలింగంపల్లిలో ప్రక్రియ ప్రారంభం
- వృద్ధులు, దివ్యాంగులకు ఓటు వేసే అవకాశం
- ఓటింగ్ తీరును పరిశీలించిన అధికారులు

మియాపూర్, నవంబర్ 20: వృద్ధులు, దివ్యాంగులు తమ ఇండ్ల నుంచే ఓటు వేసేందుకు ఎన్నికల సంఘం అవకాశాన్ని కల్పించింది. దేశంలో ఇలాంటి అవకాశాన్ని కల్పించడం ఇదే తొలిసారి. ఈసీ ఆదేశాల మేరకు అధికారులు సోమవారం శేరిలింగంపల్లి నియోజకవర్గంలో ఈ ప్రక్రియను ప్రారంభించారు. 12 పోలింగ్ బృందాలను రంగంలోకి దింపి ఆ నియోజకవర్గంలో 80 ఏండ్లు పైబడిన వృద్ధులు, వికలాంగుల ఇండ్ల వద్ద ఓటింగ్ చేపట్టారు. తొలిరోజు 371 మంది వృద్ధులు, వికలాంగులు 12డీ ఫారంలను బీఎల్వోలకు సమర్పించి ఓటు వేశారు. అత్యంత పకడ్బందీగా సాగిన ఈ ప్రక్రియను నియోజకవర్గ ఎన్నికల అధికారి (ఆర్వో) శ్రీనివాసరెడ్డి పరిశీలించారు. ఆయన వెంట ఏఆర్వో రజనీకాంత్‌రెడ్డి, ఇతర అధికారులు ఉన్నారు. ప్రక్రియను వీడియోలో రికార్డు చేశారు. మంగళవారం కూడా ఈ ప్రక్రియ కొనసాగనున్నది. 12డీ ఫారంను సమర్పించినప్పటికీ ఇంటి నుంచి ఓటు వేయనివారిని ఓటు వేసినట్టుగా అధికారులు పరిగణించనున్నారు.

## డీఏల విడుదలకు ఈసీ బ్రేక్

హైదరాబాద్, నవంబర్ 20 (నమస్తే తెలంగాణ): ఉద్యోగుల డీఏ విడుదలకు కేంద్ర ఎన్నికల సంఘం బ్రేక్ వేసింది. మూడు డీఏలను ఉద్యోగులకు విడుదల చేయడానికి అనుమతి ఇవ్వాలంటూ ఈసీకి రాష్ట్ర ప్రభుత్వం లేఖ రాసింది. డీఏ విడుదలకు ఎన్నికల సంఘం అనుమతి ఇవ్వాలంటూ టీఎన్జీవోలు కూడా వినతి పత్రం సమర్పించినా, ఈసీ పట్టించుకోలేదు. డీఏ విడుదలకు అనుమతించలేదు. ఎన్నికల తర్వాత డీఏలు విడుదలయ్యే అవకాశం ఉంది.









కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం రేణికుంట టోల్‌గేట్ చెక్‌పోస్టులో సీఎం కేసీఆర్ బస్సును తనిఖీ చేస్తున్న కేంద్ర బలగాలు

## సీఎం కేసీఆర్ బస్సు తనిఖీ

తిమ్మాపూర్, నవంబర్ 20: మానకొండూరు నియోజకవర్గ ప్రజాఆశీర్వాద సభకు వెళ్తున్న సీఎం కేసీఆర్ ప్రత్యేక బస్సును కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం రేణికుంట టోల్‌గేట్ వద్ద సోమవారం కేంద్ర బలగాలు తనిఖీ చేశాయి. బస్సులో అణువణువునూ పరిశీలించాయి. బస్సులోని సిబ్బంది వారికి సహకరించి, ప్రతి బ్యాగు చూపించారు. బస్సులో ఎలాంటి వస్తువులు లభించకపోవడంతో సభకు పంపించారు.

## 2 నెలలకొకసారి దత్తత డ్రైవ్ చేపట్టండి

న్యూఢిల్లీ: ప్రతి 2 నెలలకు ఒకసారి దత్తత డ్రైవ్ చేపట్టాలని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలకు సుప్రీం కోర్టు సోమవారం ఆదేశాలు జారీ చేసింది. చట్టబద్ధంగా దత్తతకు అందుబాటులో ఉన్న పిల్లల సంఖ్య, దత్తత కోసం రిజిస్టర్ చేసుకొన్న తల్లిదండ్రుల సంఖ్యలో తప్పులు ఉండకూడదని సూచించింది.

SANGAM DAIRY

Sangam Milk Producer Company Ltd(Sangam Dairy) is a large well diversified company in the Dairy sector based out of Guntur Dist in Andhra Pradesh. The Present area of operation of the company consists of AP, Telangana and Tamilnadu. The brand "SANGAM" is a well known household brand and enjoys considerable brand equity across different geographies. Presently the company handles around eight lakh litres of milk per day in its state of the art automated dairy at Vadlamudi, Guntur.. The turnover of the company surpassed Rs 1600 Cr in 2022-2023 fiscal. As part of its expansion plans, Sangam dairy would soon operationalise its Satellite Dairy Plant located at Miryalaguda in Nalgonda Dist. The dairy, when fully expanded, would handle three lakh litres of milk per day with facilities to manufacture an array of value added products. We are looking for young and energetic professionals to be members of our Composite Team at Miryalaguda. Selected resources can look forward to a rewarding experience along with constant upgradation of their skills. The positions that would initially be filled in are indicated below:

| S No | Dept. | Section | Designation | Qualification | Experience & Required skills | Age Limit |
|---|---|---|---|---|---|---|
| 1 | Plant Operations | Plant Operations | Manager/ Unit Head | B.Tech (Dairy Tech.)/ BE/B.Tech (Mech/ Electrical/Production/Chemical) | 15 Yrs of relevant experience out of which at least 8 years in a Managerial cadre | 45 |
| | | | Jr. Associate | Any Graduate | 0-3Yrs of relevant experience with proficiency in MS Office | 30 |
| 2 | Production | Processing | Shift Incharge | B.Tech (Dairy Tech. or Food Tech.) / B.Sc. (Dairy Science) | 1-3 Yrs of relevant experience | 30 |
| | | RMRD/ Processing / Packing | Operator | ITI (Electrical/ Mechanical/Fitter) | 0-3 Yrs of relevant experience | |
| 3 | Quality Assurance | QA | Microbiologist | B.Sc or M.Sc. (Microbiology) | 3-8 yrs. of relevant experience in testing of Milk & Milk Products/Food or Processed products. | 30 |
| | | | Jr. Executive | B.Sc. or M.Sc. (Microbiology/Chemistry) | 3-5 yrs. of relevant experience in testing of Milk & Milk Products/Food or Processed products. | 30 |
| 4 | Engineering | Engineering | Jr. Executive | ITI (Electrical/ Mechanical/Fitter) | 1-3 Yrs. of experience in handling heavy machinery in Manufacturing/ FMCG/ Dairy Industry | 30 |
| | | Refg & Booster | Jr. Executive | ITI (Refrigeration & AC) | | |
| | | Boilers/Waterworks/ETP | Jr. Executive | Boilers (Grade I/Grade II Certification) | 0-3 Yrs of relevant experience | |
| | | Electrical | Jr. Executive | ITI (Electrical/ Mechanical/Fitter) | 1-3 Yrs. of experience in handling heavy machinery in Manufacturing/ FMCG/ Dairy Industry | |
| | | Packing / Maintenance | Jr. Executive | | | |
| 5 | Admin. | Stores | Jr. Associate | Any Graduate | 0-3Yrs of relevant experience with proficiency in MS Office | 30 |
| | | IT | Jr. Associate | Any Graduate | 0-3 Yrs of relevant experience with IT experience | |
| | | F&A | Jr. Associate | B.Com / M.Com. | 0-3 Yrs of relevant experience | |
| | | HR | Jr. Associate | MBA (HR) or Graduate | 2-3 Yrs of relevant experience with HR experience | |
| 6 | Marketing | Dispatch & Logistics | JM/AM | Any Graduate | *3-5 Yrs of relevant experience | 35 |
| | | | Jr. Executive | Any Graduate | *0-3 Yrs of relevant experience with proficiency in MS Office | 30 |
| | | Mktg. | AM | MBA (Marketing) | * 7-8 Yrs of relevant experience, out of which 4-5 yrs. in any Supervisory/JM Cadre. | 35 |
| | | | JM | | * 5-7 Yrs of experience in Sales, Dairy/FMCG/Food Processing | 32 |
| | | | Executive | MBA (Marketing) | * 0-3 Yrs. of experience in Sales | 30 |
| | | | | Any other PG | * 2 Yrs. of experience in Sales | |
| | | | | Any Graduate | * 4 Yrs. of experience in Sales | |
| 7 | Procurement & Inputs | P&I | Procurement Incharge | Any Graduate | *15 Yrs of relevant experience, out of which 5 yrs. in Managerial Cadre *Experience in Milk Procurement activities/managing cluster of Chilling Center operations. | 35 |
| | | | Sr. Executive (Procurement) | Any Graduate | *5 Yrs of relevant experience, out of which 2 yrs. in Supervisory Cadre *Experience in Milk Procurement activities/managing cluster of Chilling Center operations. | |
| | | | Executive (Procurement) | Any Graduate | *2-3 Yrs. of relevant experience in Milk Procurement or field extension activities. | 30 |
| | | | Jr. Executive | ITI | *1-3 Yrs. of experience in handling heavy machinery in Manufacturing/ FMCG/ Dairy Industry | 30 |
| | | | Jr. Executive | Any Graduate | *1-3 Yrs. of experience in Sampling, Testing, Weighing in Manufacturing/ FMCG/ Dairy Industry | 30 |

*Candidates must have two wheeler with a valid driving licence and should be willing to travel and work in rural areas for positions in Marketing & Procurement.
Interested candidates may send their resume along with photocopies of academic certificates, mark sheets, experience letters & latest 2 months payslips by email to **careers@sangamdairy.com**
**Last date for application: Within 15 days** from the date of publication.

Sangam Milk Producer Company Limited, Vadlamudi, Guntur District, A.P - 522213. M: 97012 12444